





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబరు 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## బీజేపీ డీఎన్ఏలోనే ఓటు దొంగతనం: రాహుల్

**రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ మహాధర్నా**

**ఎన్నికల సంఘం వైఖరిపై తీవ్ర విమర్శలు**

**సత్యం-అహింసతో బీజేపీని గద్దె దింపుతాం**

**ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం కొనసాగింపు**

న్యూఢిల్లీ: అసత్యం, ఓట్ల దొంగతనం బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ డీఎన్ఏలోనే నాటుకుపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సత్యం, అహింసనే ఆయుధాలుగా చేసుకుని బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలో నుంచి తప్పిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం నిర్వహించిన 'ఓటు చోర్%-%గద్దీ ఛోడ్' మహాధర్నాలో ఆయన ప్రసంగించారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ సహా కమిషనర్ల పేర్లు ప్రస్తావిస్తూ, వారు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బదులు అధికార పార్టీకి తోడ్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చిందని,

(మిగతా 2వ పేజీలో)

## మీ ఇంటి పంచాయితీలో నన్నెందుకు లాగుతారు?: కవితపై జగ్గారెడ్డి ఆగ్రహం



**హరీశ్‌రావుతో విభేదాలంటూ కవిత తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న జగ్గారెడ్డి**

**వైఎస్సార్ ఆహ్వానం మేరకే కాంగ్రెస్‌లో చేరానని వెల్లడి**

**తన అసహనానికి కారణం మే నెలలో బయటపెడతానన్న జగ్గారెడ్డి**

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

**నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు**

**ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్**

**వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ**



# హెచ్-1బీ వీసాలకు సోషల్‌మీడియా స్క్రీనింగ్

**నేటి నుంచే హెచ్-1బీ, హెచ్-4 దరఖాస్తుదారుల ఖాతాల తనిఖీ**

**గత ఐదేళ్ల పోస్టులు, కామెంట్లపై కాన్సులర్ అధికారుల పరిశీలన**

**భారతీయ ఐటీ నిపుణులపై ఎక్కువ ప్రభావం**

**వీసా స్టాంపింగ్ ఆలస్యం అయ్యే అవకాశముందన్న ఆందోళనలు**

**జాతీయ భద్రత కోసమేనని అమెరికా స్పష్టం**



న్యూఢిల్లీ: హెచ్-1బీ, హెచ్-4 వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను నేటి నుంచి తప్పనిసరిగా తనిఖీ చేయనున్నట్లు అమెరికా స్టేట్ డిపార్టుమెంట్ ప్రకటించింది. డిసెంబర్ 15 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని, వీసా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రొఫైల్స్, వారు చేసిన పోస్టులు, వ్యాఖ్యలను కాన్సులర్ అధికారులు పరిశీలిస్తారని వెల్లడించింది. ఇప్పటికే విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లకు అమలులో ఉన్న సోషల్ మీడియా స్క్రీనింగ్ విధానాన్నే ఇప్పుడు తాత్కాలిక ఉద్యోగ వీసాలకు విస్తరించారు. కొత్త నిబంధన ప్రకారం, వీసా అభ్యర్థులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ సెట్టింగ్స్‌లో ఉంచాల్సి ఉంటుంది. కనీసం గత ఐదేళ్లుగా చేసిన పోస్టులు, ఫోటోలు, వీడియోలు, కామెంట్లను పరిశీలనకు తీసుకుంటారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విటర్), యూట్యూబ్, లింక్డిన్ వంటి ప్రధాన ప్లాట్‌ఫార్మ్‌లలోని కంటెంట్‌ను అధికారులు రివ్యూ చేయనున్నారు. ఈ నిర్ణయంతో భారతీయ ఐటీ నిపుణులే ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. హెచ్-1బీ వీసా హోల్డర్లలో 70 శాతానికి పైగా భారతీయులే కావడంతో, వీసా ఇంటర్వ్యూలు,

(మిగతా 2వ పేజీలో)



## త్వరలో మంత్రివర్గ ప్రక్షాళన

**::: పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**

**నెలలోపే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

**టెస్లాను హైదరాబాద్‌కు తెచ్చే ప్రయత్నం**

**బీఆర్ఎస్ రాజకీయ కథ ముగిసింది**

**తెలంగాణలో బీజేపీకి అనుకూల వాతావరణం లేదు**

న్యూఢిల్లీ: రాష్ట్రంలో త్వరలోనే మంత్రివర్గ ప్రక్షాళన జరిగే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. శాఖల మార్పు జరుగుతుందా? లేక మంత్రుల మార్పా? అనే అంశంపై ఇప్పటికీ స్పష్టత లేదని చెప్పారు. అయితే, ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సి ఉందని వ్యాఖ్యానించారు. అలాగే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, కార్యదర్శులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిటీల నియామకాలను నెల రోజుల్లో పూర్తిచేస్తామని తెలిపారు. మంత్రివర్గం నుంచి పొన్నం ప్రభాకర్, సురేఖలను తొలగిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. వారు ఇద్దరూ కాంగ్రెస్ నేతలేనని పేర్కొన్నారు. ఢిల్లీలో రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ చోర్%-%గద్దీ ఛోడ్' మహాధర్నాకు హాజరైన సందర్భంగా తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఏర్పాటు సమయంలోనే తనకు మంత్రిపదవి ఆఫర్ వచ్చిందని, అయితే పదవులపై ఆసక్తి లేదని తాను స్పష్టంగా చెప్పానని మహేశ్ గౌడ్ తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు రాజకీయ రంగు అద్దకుండా ఉండాలనే ఉద్దేశంతోనే మంత్రులను

(మిగతా 2వ పేజీలో)

# రెండో విడతలో రికార్డు ఓటింగ్

**తొలివిడతతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగింది**

**యాదాద్రి జిల్లాలో అత్యధికం, నిజామాబాద్ చివరిస్థానం**

**ఏకగ్రీవాలు మినహా 7,745 పంచాయతీల్లో ఎన్నికలు పూర్తయ్యాయి**

**మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా పాల్గొన్నారు**

**ఈ నెల 17న చివరి దఫా పంచాయతీ ఎన్నికలు**



హైదరాబాద్: రాష్ట్రంలో జరిగిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలి విడతలో నమోదైన 84.28 శాతం పోలింగ్‌తో పోలిస్తే రెండో విడతలో 1.58 శాతం పెరిగి 85.86 శాతం ఓటింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలను మినహాయిస్తే, రెండు విడతల్లో కలిపి మొత్తం 7,745 గ్రామ పంచాయతీలకు ఎన్నికల ప్రక్రియ పూర్తైంది. మూడో విడతగా ఈ నెల 17న మరో 3,759 పంచాయతీలకు పోలింగ్

(మిగతా 2వ పేజీలో)



## జలహక్కుల కోసం బీఆర్ఎస్ పోరు

**ఏపీ జలదోపిడీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధం**

**19న కేసీఆర్ అధ్యక్షతన కీలక సమావేశం**

**నదీ జలాల పరిరక్షణలో కాంగ్రెస్ వైఫల్యమని ఆరోపణలు**

**కేంద్రం ఏపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శ**

**రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ నిర్ణయం**

హైదరాబాద్: గోదావరి, కృష్ణా నదీజలాల్లో ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న జలదోపిడీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ పోరుబాట పట్టాలని నిర్ణయించింది. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, నదీజలాల కేటాయింపుల అంశాలను కేంద్రంగా చేసుకుని ప్రజా ఉద్యమం చేపట్టేందుకు పార్టీ సన్నాహాలు ప్రారంభించింది. ఈ ఉద్యమానికి సంబంధించిన కార్యాచరణను ఖరారు చేసేందుకు ఈ నెల 19న తెలంగాణ భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షత వహించనున్నారు. శాసనసభా పక్షం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇందులో పాల్గొననున్నారు. నదీజలాల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శిస్తోంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 90 టీఎంసీలు కేటాయించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 45 టీఎంసీలకే పరిమితమవడం రాష్ట్ర రైతాంగానికి తీరని అన్యాయమని పార్టీ ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వ వైఖరితో పాటు ఏపీకి అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలపై కూడా బీఆర్ఎస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నా కేంద్రంలోని

(మిగతా 2వ పేజీలో)

# ఉప్పల విజయలక్ష్మి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్‌గౌడ్

## రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి! ఉప్పల విజయలక్ష్మిని గెలిపిస్తేనే గ్రామ అభివృద్ధి - రాపర్తి సురేష్ గౌడ్







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని, 4.వ 5.వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, ప్రజా సేవకుడు నిత్యం ప్రజా శ్రేయస్సు కోరే నాయకునికి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అభివృద్ధికై ఎన్నో సేవ చేసి నేడు సర్పంచి అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజల పైన ఉంది అని అన్నారు. మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు



## మేరా యార్ తేరా జీత్ కేలియే హం సబ్ మేహేనత్ కరింగే! స్నేహితుని విజయానికి తరలివచ్చిన 95-96 బ్యాచ్ మిత్ర బృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచిగా పోటీ చేస్తున్న ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి బాల్య మిత్రుడి విజయానికి తోడుగా నిలిచిన ఎస్ ఎస్ సి 95 -96 బ్యాచ్ మిత్ర బృందం ఎండి అజహార్, పాక సతీష్ యాదవ్, శ్రీరామ్ సంతోష్, కొండూరి భాస్కర్ గుప్త, శేఖర్, శ్రీను, మధు ,ఎండి బాబా, ఎండి జాంగిర్, ఎం కృష్ణ, పెద్దగోని రమేష్ గౌడ్, ఏపూరి సతీష్ ,ఎడ్ల లింగస్వామి, కృష్ణ, జంగయ్య ,సిహెచ్ యాదయ్య తదితర మిత్ర బృందం ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి విజయానికి తోడుగా నిలిచారు

# న్యాయ వ్యవస్థకు సాంకేతికత తోడ్పాటుగా ఉండాలి: సీజేఐ సూర్యకాంత్



కటక్ (ఒడిశా): నూతన సాంకేతికత న్యాయస్థానాల తీర్పును మరింత సమర్థంగా చేయాల్సిందే గానీ, మానవ విచక్షణను అధిగమించే స్థాయికి వెళ్లకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఆదివారం ఒడిశాలోని కటక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, టెక్నాలజీ న్యాయమూర్తుల నిర్ణయాలకు సహాయకారిగా ఉండాలే తప్ప ప్రత్యామ్నాయంగా మారకూడదన్నారు. దేశవ్యాప్తంగా దిగువ కోర్టుల నుంచి అత్యున్నత న్యాయస్థానం వరకు పెండింగ్ కేసుల భారం న్యాయవ్యవస్థను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందని సీజేఐ ఆవేదన వ్యక్తం చేశారు. పైస్థాయిలో ఏర్పడే అడ్డంకులు దిగువ స్థాయిలపై మరింత భారాన్ని మోపుతున్నాయని, దీని ప్రభావం న్యాయం ఆలస్యం కావడంగా బయటపడుతోందన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనాలంటే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం అత్యంత అవసరమని సీజేఐ పేర్కొన్నారు. అవసరానికి తగినన్ని న్యాయస్థానాలు, సిబ్బంది లేకుంటే ఎంత చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థ అయినా నిలబడలేదని వ్యాఖ్యానించారు. ఆధునిక సాంకేతికతతో న్యాయవ్యవస్థకు ఎన్నో సౌకర్యాలు లభిస్తున్నప్పటికీ, అదే సమయంలో కొత్త సవాళ్లూ ఎదురవుతున్నాయని సీజేఐ చెప్పారు. డీప్‌ఫేక్‌లు, డిజిటల్ అరెస్ట్‌లు పెరుగుతున్న ఈ కాలంలో న్యాయస్థానాలు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు, వృద్ధులు, అంచున ఉన్న వర్గాలను పట్టించుకోని సంస్కరణ అసలు సంస్కరణే కాదని, అది సమాజాన్ని ముందుకు కాకుండా వెనక్కి నడిపే ప్రమాదం ఉందని సీజేఐ హెచ్చరించారు. న్యాయం అందరికీ సమానంగా అందేలా వ్యవస్థను ఆధునీకరించడమే లక్ష్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# మీ ఇంటి పంచాయితీలో నన్నెందుకు లాగుతారు?: కవితపై జగ్గారెడ్డి ఆగ్రహం




టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తీవ్రస్థాయిలో స్పందించారు. మంత్రి హరీశ్ రావు మీద కోపంతోనే తాను కాంగ్రెస్‌లో చేరానంటూ కవిత సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీన్ని పూర్తిగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, తాను పార్టీ మారడానికి గల కారణాలను వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆహ్వానం మేరకే తాను, తన భార్య నిర్మల కాంగ్రెస్ పార్టీలో చేరామని జగ్గారెడ్డి తెలిపారు. "అప్పట్లో సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో నా దూకుడు చూసి, నా రాజకీయం నచ్చిన వైఎస్సార్.. మిత్రుడు జెట్టి కుసుమ్‌కుమార్ ద్వారా కబురు పంపారు. కాంగ్రెస్‌లోకి వస్తే సంగారెడ్డికి ఐఐటీ, పటాన్‌చెరు-సంగారెడ్డికి నాలుగు లేన్ల హైవే ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీతోనే నేను పార్టీ మారాను. అంతే తప్ప, హరీశ్ రావుపై కోపంతో కాదు" అని ఆయన వివరించారు. ఆ సమయంలో కవితకు రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియవని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ కూతురు కాబట్టి ఆమె లీడర్ అయ్యారని, తాను మాత్రం స్వయంగా ఎదిగానని అన్నారు. "మీ ఇంటి పంచాయతీలో నన్ను ఎందుకు ఇరికిస్తారు?" అని కవితను ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు, హరీశ్ రావుకు మధ్య రాజకీయ పోరాటం ఎప్పుడూ ఉంటుందని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈ మధ్య తాను కొంత డిస్టర్బ్‌గా ఉన్నానని జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కొందరు జగ్గారెడ్డి సీఎం అవుతాడని అంటే చిరాకు వస్తోంది. అందుకే నా ఫొటోలు కాకుండా కేవలం రాహుల్ గాంధీ ఫొటో మాత్రమే పెట్టాలని చెప్పాను. నా ఈ అసహనానికి కారణమైన వారి గురించి మే నెలలో వెల్లడిస్తాను. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేది లేదు" అని వ్యాఖ్యానించారు.



## గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఉప్పల విజయలక్ష్మీని భారీ మెజార్టీతో గెలిపించాలి

### సిపిఐ పార్టీ నాయకులు వీరమల్ల యాదయ్య గౌడ్- పందుల యాదగిరి గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. సిపిఐ పార్టీ నాయకులు, వీరమల్ల యాదయ్య గౌడ్, నారాయణపురం గౌడ సంఘం అధ్యక్షులు 2.వ వార్డు అభ్యర్థి పందుల యాదగిరి గౌడ్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు, గత 7 సంవత్సరాలుగా గ్రామానికి సేవ చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సిపిఐ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను గ్రామ ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు

## సర్పంచ్ గా ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామిని భారీ మెజార్టీతో గెలిపించాలి


### నారాయణపురం గౌడ సంఘం ఉపాధ్యక్షులు పెద్దగోని విష్ణు గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణపురం గౌడ సంఘం ఉపాధ్యక్షులు పెద్దగోని విష్ణు గౌడ్ తెలిపారు. మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని తెలిపారు

## సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మిని గెలిపించాలి

### ::: కాంగ్రెస్ నాయకులు రాపర్తి బుచ్చయ్య గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామిని గెలిపించాలని తెలిపారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపర్తి బుచ్చయ్య గౌడ్ గ్రామ అభివృద్ధి కోరుకునే గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు సిపిఐ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి వార్డు సభ్యులను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు

## రెండోవిడతలో రికార్డు ఓటింగ్

జరగనుంది. రెండో విడతలో 3,911 పంచాయతీలకు, 29,917 వార్డు సభ్య స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 54.40 లక్షల మంది ఓటర్లలో 46.70 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 91.72 శాతం పోలింగ్ నమోదుకాగా, ఖమ్మం జిల్లా 91.21 శాతంతో తర్వాతి స్థానంలో నిలిచింది. నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతంతో అత్యల్ప పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్ల పాల్గొనడం విశేషంగా కనిపించింది. పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం మహిళా ఓటర్లలో 23.93 లక్షల మంది ఓటు వేశారు. పలు జిల్లాల్లో మహిళలు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత లెక్కింపు ప్రారంభమైంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు గతంతో పోలిస్తే తక్కువగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఫలితాల వెల్లడి అనంతరం గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌లను ఎన్నుకున్నారు. మొత్తంగా రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల సంఘం వెల్లడించింది.

## బీజేపీ డీఎన్ఏలోనే ఓటు దొంగతనం: రాహుల్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని మార్చుతామని ప్రకటించారు. సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న పోరాటమే దేశ రాజకీయాల దిశను నిర్ణయిస్తుందని రాహుల్ వ్యాఖ్యానించారు. బలంతో కాదు, నిజాయితీతోనే చివరకు విజయం సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ప్రజా తీర్పును దోచుకుంటున్నారని బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలోనూ స్పందించిన రాహుల్ గాంధీ, డబ్బు, భూములు, వ్యవస్థలు, హక్కులు, ఉద్యోగాలు, చివరికి ఓటు కూడా దోచుకోవడం బీజేపీకి అలవాటేనని ధ్వజమెత్తారు. ప్రజలను దోచుకొని అధికారానికి ఎక్కడం ఆ పార్టీ విధానమని విమర్శించారు. మహాధర్నాలో పాల్గొన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రజల హక్కుల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ భావజాలం దేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని, దీనికి వ్యతిరేకంగా ఐక్య పోరాటం అవసరమని ఆయన అన్నారు.

# తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ గా ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఘనవిజయం

## విద్యావంతురాలుని సర్పంచిగా ఎన్నుకున్న తాజ్ పూర్ ప్రజలు

### నాడు ఉప సర్పంచ్ నేడు సర్పంచ్‌గా విజయం సాధించిన ర్యాకల సంతోష- శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు పోటీపడగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ర్యాకల సంతోష- శ్రీనివాస్ గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు



# హయత్ నగర్ టైగర్స్ కుంగ్ -ఫు అకాడమీ విద్యార్థుల ప్రతిభ

## ఘనంగా 5వ జాతీయ స్థాయి కుంగ్-ఫు కరాటే, టైక్వాండో ఛాంపియన్షిప్

### విద్యార్థులకు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగం- మాస్టర్ శ్రీనివాస్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధిందహైదరాబాద్ జీడిమెట్ల, షాపూర్ నగర్ ఎం జి గార్డెన్ లో చరణ్ సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 5.వ జాతీయస్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించరు. ఈ యొక్క పోటీలలో హయత్ నగర్ కు మాస్టర్ యం శివ గౌడ్ తెలిపారు. టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు ఈ యొక్క పోటీల్లో 9 మంది విద్యార్థులు పాల్గొన్నారు అండర్ 14వ కూటమి విభాగంలో ఐదుగురు విద్యార్థులు వి. విష్ణు తేజ గోల్డ్ మెడల్ కే సాయి చందు సిల్వర్ మెడల్. ఆర్. మనోజ్ వి. త్రిలోచన్ యం. సృజన్ బ్రంజ్ మెడల్,14వ కాటస్ విభాగంలో ఎన్.జాశ్రీత్ సాయి. కె. లోకేష్. కె. దీక్షిత్ గోల్డ్ మెడల్ మరియు యం. శ్రీనిదీ సిల్వర్ మెడల్ సాధించారు అలాగే అకాడమీ రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని మంచి ఆరోగ్యం క్రమశిక్షణ ఆత్మ రక్షణ శరీర దృఢత్వం గుండె ధైర్యము మంచి మేధస్సు ఎవరైనా మనపై దాడి చేసినప్పుడు తమకు తాము రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కోచ్ మునుకుట్ల శివ గౌడ్ మరియు విద్యార్థులను మాస్టర్స్ వారి యొక్క తల్లిదండ్రులు అభినందించారు.



# ఉప్పల విజయలక్ష్మి గెలుపుకై స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఎన్నికల ప్రచారం

## గ్రామాన్ని అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం కల్పించాలని 4 వ వార్డులో ప్రచారం నిర్వహించారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ని గెలిపించాలని 4 వ వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేష్ గెలిపించాలని ప్రజలకు తెలిపారు




# కాలనీ సమస్యల పరిష్కారం కై నిత్య కృషివలుడు వెంకటేష్- రాపర్తి సురేష్ గౌడ్

## సురపల్లి వెంకటేష్ గెలుపుకు కృషి చేస్తాం- ఢిల్లీ వెంకట్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 4.వ వార్డు మెంబర్ గా సురపల్లి వెంకటేష్ ను గెలిపించుకుంటామని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్, ఢిల్లీ వెంకట్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా కాలనీ సమస్యల పరిష్కారం కై అనుక్షణం తపించే మనస్తత్వమని తెలిపారు.4 వ వార్డు ఓటర్లు సేవకుడిగా పనిచేసే సూరపల్లి వెంకటేష్ ను గెలిపించాలని తెలిపారు

# రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు కొర్ర లక్ష్మి, నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి

**దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలోని ఒక బూతులో ఎక్కువ మంది ఓటలర్లుండడంపై ప్రిసైడింగ్ ఆఫీసర్ పై కలెక్టర్ ఆగ్రహం**

**పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం**

**పిఓ సంధ్యకు షోకజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





మిర్యాలగూడ ,డిసెంబర్ 14:- (రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మితో కలిసి మిర్యాలగూడ డివిజన్లోని దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడడమే కాకుండా, ఓటు వేసేందుకు గుర్తింపుగా తీసుకువచ్చిన గుర్తింపు కార్డుల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలోని ఒక పోలింగ్ బూతులో పోలింగ్ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ పరిమితికి మించి ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఉండడం పట్ల ప్రిసైడింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకుగాను ప్రిసైడింగ్ అధికారి, స్కూల్ అసిస్టెంట్ సంధ్యకు షోకాజ్ నోటీస్ జారిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రతిరోజూ టేలికాన్ఫరెన్సుతో పాటు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలింగ్ అనంతరం కౌంటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని ఆర్ఓలు అత్యవసరమై బయటికి వెళ్ళవలసి వస్తే తప్పనిసరిగా ఒక గజిటెడ్ ఆఫీసర్ కు స్టాచ్యూటరీ మెటీరియల్ అప్పగించి వెళ్ళాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలైన బాలెట్స్, ఎన్నికల సామాగ్రి వచ్చిన తర్వాత దగ్గరలోని ఎస్టిఓలో భద్రపరిచే బాధ్యత ఎంపీడీఓ దని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వార్డులకు పోలింగ్ జరుగుతున్నదని, ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతున్నదని, ఉదయం 11 గంటల వరకు 32 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. దామరచర్ల మండలం పెద్ద మండలం అయినందున కౌంటింగ్ లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ చేపట్టాలని, ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం చేయవద్దని ఈ సందర్భంగా ఆమె స్టేజ్ టు రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించాలని చెప్పారు. అంతకుముందు నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్లకు వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , దామరచర్ల మండల పరిషత్ ప్రత్యేక అధికారి, డిసిఓ పత్యా నాయక్, జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి డాక్టర్ జివి రమేష్, తహసీల్దార్ జవహర్లాల్, ఎంపీడిఓ అలివేలు మంగమ్మలున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ గ్రామపంచాయతీ ఎన్నికలు

## - 84.7 శాతం పోలింగ్



మిర్యాలగూడ డిసెంబర్ 14:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోనీ 1మండలాల్లో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సుమారు మిర్యాలగూడ నవభూమి డిసెంబర్ 14:- మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోనీ 1మండలాల్లో ఆదివారం జరిగిన గ్రామంచయేతిల ఎన్నికల్లో సుమారు 84.7 శాతం పోలింగ్ జరిగింది. డివిజన్ లో సుమారు 2,09576 మంది ఓటర్లుండగా అందులో 1,46,709పురుషులు, 1,52,840మహిళలున్నారు. ఓటర్లు అధికం ఓటింగ్ లో మహిళలలే అధికంగా పా ల్గొన్నారు. పురుషులు 1,30,941మంది ఓటు హక్కు వినియోగించుకోగా, మహిళలు 1,34,901మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలంలో 55,537 మొత్తం ఓటర్లలో 22,583 మంది పురుషులు, 23, 341మహిళలున్నారు. వారిలోమహిళలే ఓటింగ్ లో ముందున్నారు. మిర్యాలగూడ మండలంలో కొత్తపేటలో477 ఓటర్లలో 341 ఓటు హక్కు వినియోగించుకున్నారు, 71.5 శాతం నమోదు కాగా, జెత్యతండాలో 96.7 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. కొన్ని పంచాయతీల్లో ఓటర్లు ఉదయం 11 గంటలకే 70 శాతం ఓటు వేశారు. జరిగింది. డివిజన్ లో సుమారు 2,09576 మంది ఓటర్లుండగా అందులో 1,46,709పురుషులు, 1,52,840మహిళలున్నారు. ఓటర్లు అధికం ఓటింగ్ లో మహిళలలే అధికంగా పా ల్గొన్నారు. పురుషులు 1,30,941మంది ఓటు హక్కు వినియోగించుకోగా, మహిళలు 1,34,901మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలంలో 55,537 మొత్తం ఓటర్లలో 22,583 మంది పురుషులు, 23, 341మహిళలున్నారు. వారిలోమహిళలే ఓటింగ్ లో ముందున్నారు. మిర్యాలగూడ మండలంలో కొత్తపేటలో477 ఓటర్లలో 341 ఓటు హక్కు వినియోగించుకున్నారు, 71.5 శాతం నమోదు కాగా, జెత్యతండాలో 96.7 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. కొన్ని పంచాయతీల్లో ఓటర్లు ఉదయం 11 గంటలకే 70 శాతం ఓటు వేశారు.

# ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ అపార్ట్మెంట్స్ లో పర్యటించిన బాలింగ్ గౌతమ్ గౌడ్



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :ఆదివారం రోజు హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ అపార్ట్మెంట్స్ లో సమస్యల పరిష్కారం కొరకు పర్యటించిన హఫీజ్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్. మంజీరాపైప్ లైన్ రోడ్డు పనులను, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పెండింగ్ పనులు,ఫ్లై ఓవర్ కింద చెత్త డంపింగ్. జిహెచ్ఎంసి పార్క్ , అసోసియేషన్ వారితో నెలకొన్న పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫ్లైఓవర్ కింద పేరుకు పోయిన చెత్తను ఇరిగేషన్ పైప్ లైన్ సమస్యల గురించి వారు వివరించారు. ఈ సందర్భంగా ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ అసోసియేషన్ వారు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గౌతమ్ గౌడ్ కు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని బాలింగ్ గౌతమ్ గౌడ్ హామీ ఇచ్చారు.

# అలరించినా వారంతాపూ సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆది వారం యుకీ ఇండియన్ డాన్స్ కంపెనీ జపాన్ మరియు నృత్యమాల డాన్స్ అకాడమీ హైదరాబాద్ సంయుక్త నిర్వహణ లో శ్రీమతి సుధామాల జపాన్ ఆర్టిస్ట్స్ ఒడిసి మరియు హైదరాబాద్ కూచిపూడి ఆర్టిస్ట్స్ తో "సంపత్తి" ఉత్సవాన్ని నిర్వహించారు. కుమారి యుకీ సతో, కుమారి యుకాకో మాసే, కుమారి ఫుయుమి నరిట జపాన్ కళాకారులూ ఒడిసి నృత్య ప్రదర్శనలో మంగళాచారం, మేఘ్ పల్లవి, సఖి,మోక్షయ అంశాలను ప్రదర్శించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో వందేహం జగత్ వల్లభం, ఆనందామృతకర్షిణి, జటాధరా శంకర అంశాలను కుమారి మేఖల, యశస్వినీ, శృతీ, కావ్య చంద్రిక, వెన్నెల, నిహారిక, పవిత్ర, శ్రీ అనన్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి సుధామాల కళాకారులను సత్కరించారు. ఈరోజు మధ్య ఆసియా నుండి ఇరవై ఒకమంది విదేశీ పాత్రికేయులు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ శ్రీ వై. వెంకటేశ్వర్లు గారు డిప్యూటీ డైరెక్టర్ గారి ఆధ్వర్యం లో శిల్పారామం కు విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.





# మిత్ర పక్షాల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి గెలుపు ఖాయం: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

వార్త మిర్రర్, సంస్థాన్ నారాయణపురం : సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం కల్పించాలని సి పి ఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం గ్రామం లో ని 12 వ వార్డులో ప్రచారం నిర్వహించి మిత్రపక్షల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేవారిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దుల మురళీ ధర్ యాదవ్, ఉప్పల శ్రీనివాస్, మారగోని శంకర్ గౌడ్ మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



# కరాటే పోటీలో సత్తా చాటిన కొండాపూర్ శ్రీనిధి పాఠశాల విద్యార్థులు

కొండాపూర్ వార్త మిర్రర్ : ఆదివారం రోజు గోల్డాన్ డ్రాగన్ కరాటే అకాడమీ, ఫౌండర్ విక్కీ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలో కొండాపూర్ శ్రీనిధి పాఠశాల విద్యార్థుల కరాటే మాస్టర్ శ్రీధర్ శిక్షణలో 53 గురు పాల్గొని 18, బంగారు, 17సిల్వర్, 18 బ్రౌనజ్ మెడల్స్ తో పాటు టీం ఛాంపియన్ షిప్ ను సాధించారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి అరుణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

# దేవరకొండ మనోజ్ థియేటర్‌లో

# బ్లాక్ టికెట్ మాఫియా

**నిబంధనలకు విరుద్ధంగా థియేటర్ యజమాన్యం**

**సినిమా టికెట్లకు బదులుగా తెల్ల చీటీలపై రాసిచ్చిన యజమాన్యం**


**టికెట్ మిషన్ చెడిపోయిందంటూ నిర్లక్ష్యం గా సమాధానం**

**క్యాంటీన్ లో ఇష్టాను సారంగా అధిక రేట్లు**

**అధిక రేట్లతో సినీ అభిమానుల జేబులకు చిల్లు**

**ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘించిన మనోజ్ థియేటర్ మేనేజర్**

**దురుసు ప్రవర్తనతో మీ ఇష్టం వచ్చింది రాసుకోమన్న మేనేజర్**






దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ : సినిమా అనేది వినోదం కోసం మానసిక ఉల్లాసం కోసం ఉండాలి కానీ సగటు మనిషి జేబులకు చిల్లులు పడేలా ఉండకూడదని మధ్య తరగతి కుటుంబం మొత్తం సినిమాకి వెళ్లి చూడాలంటే అధికంగా పెంచిన టికెట్ల రేట్లు, క్యాంటీన్లో స్నాక్స్ రేట్స్ లతో ఆర్థికంగా భారం పడుతుందని సినిమా అభిమానులు అంటున్నారు దేవరకొండ పట్టణంలోని ఏషియన్ మూవీస్ వారి మనోజ్ టాకీస్ లో ఇటీవల విడుదలైన అఖండ 2 మూవీకి వచ్చిన ప్రేక్షకులకు టికెట్ రేట్లను అధికంగా పెంచి ప్రేక్షకుల కు ఆర్థిక భారం పెంచుతున్నాయని అన్నారు. అంతేకాకుండా కొన్ని సమయాల్లో టికెట్లకు బదులు టికెట్స్ ఇవ్వకుండా తెల్లచీటీ మీద టికెట్ల రేట్లు డబ్బులు సీట్ నెంబర్లు రాసిస్తున్నారని అన్నారు. ఇలా చేస్తే ఏషియన్ మూవీ సంస్థకు, డిస్ట్రిబ్యూటర్ కు కూడా ఆర్థికంగా నష్టం జరుగుతుందని అన్నారు. ఇక కొత్త సినిమా వచ్చిందంటే టికెట్ల రేట్లు అడ్డగోలుగా పెంచి ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయని, ఇంత కు ముందు 110 రూపాయలు ఉన్న టికెట్ను 225 రూపాయలకు ,80 రూపాయలు ఉన్న టికెట్ను 175 రూపాయలకు పెంచి సినిమా ప్రేక్షకుల డబ్బులను దోచుకుంటున్నారని వాపోతున్నారు.



**మనోజ్ థియేటర్ క్యాంటీన్లో అధిక ధరలతో స్నాక్స్**

ఇక థియేటర్ క్యాంటీన్లో స్నాక్స్ రేట్లను అడ్డగోలుగా పెంచి అమ్మడంతో ఇబ్బందిగా ఉందని సినిమా ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. బయట ఇరవై రూపాయలకు దొరికే పాప్ కార్న్ క్యాంటీన్లో 50 రూపాయలకు అమ్ముతున్నారని, సమోసాలు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ అధిక ధరలకు అమ్ముతుండడంతో సినిమా ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయనే చెప్పాలి.. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి థియేటర్లో జరిగే మోసాలను పరిశీలించి సినిమా అభిమానులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

### మా ఇష్టం వచ్చినట్లు. చేస్తామంటున్న మనోజ్ టాకీస్ మేనేజర్

టికెట్ల అధిక రేట్ల విషయంపై , టికెట్లకు బదులు తెల్ల చీటీలపై రాసి ఇవ్వడం ఏంటి అని పత్రిక విలేకరి వివరణ అడగగా మనోజ్ టాకీస్ మేనేజర్ చాలా దురుసుగా సమాధానం ఇచ్చి మేము మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము ఇప్పటివరకు చాలామంది న్యూస్ పేపర్ వాళ్ళను చూసాము మీ ఇష్టం వచ్చినట్లు రాసుకోండి అని సమాధానం ఇస్తున్నాడు. సినిమాకి ప్రేక్షకులు వస్తేనే థియేటర్ నడుస్తుందని విషయం మరిచి సినిమా అభిమానుల కోసం పనిచేయాల్సిన మేనేజర్ ఇలా మాట్లాడడం సబబు కాదని సినీ అభిమానులు అంటున్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను

**స్వాములవారి లింగోటం ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యం..**

**అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గెలిపించండి..**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 14 : చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం బిజెపి, సిపిఎం,బలపరిచిన బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఢిల్లీ మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. తరంతరం ఢిల్లీ మాధవరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు.గ్రామ అభివృద్ధికి తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదల అత్యవసరమని, వాటిని ప్రాధాన్యతగా తీసుకుని పనులు చేపడతామని అన్నారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించే దిశగా పనిచేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తిగా మీ ఆశీస్సులు మీ మద్దతు మంచి మార్పు తీసుకురావడమే నా లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులు, ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తు మీద వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని వారు కోరారు..

## కో-లివింగ్.. ఇన్వెస్ట్‌మెంటే!

ఒకప్పుడు సింగిల్‌గా అద్దెకుండే వారికి సింగిల్ రూమ్‌లు దొరికేవి. కానీ ఇప్పుడు ఆ జమానా పోయింది. అయితే సింగిల్ బెడ్‌రూమ్ తీసుకోవాలి. ఇపుడు అవీ దొరకటం లేదు. ఇక డబుల్ లేదా ట్రిపుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తీసుకుంటే అద్దెలు తడిసి మోపెడవుతాయి. హైదరాబాద్ వంటి నగరాల్లోనైతే కో%-%లివింగ్ లేదా షేర్డ్ రెంటల్ ఇళ్లు బాగా దొరుకుతాయి. అంటే ఒక ట్రిపుల్ బెడ్‌రూమ్‌ను మూడు బెడ్‌రూమ్‌లుగా విభజించి... కిచెన్, హాల్ వంటివి కామన్‌గా వినియోగించుకోవటమన్న మాట. ఆ సింగిల్ బెడ్‌రూమ్‌లో ఒక్కరే గానీ, ఇద్దరు గానీ ఉండొచ్చు. దాన్ని బట్టే అద్దె ఉంటుంది. అభివృద్ధి చెందిన పెద్ద నగరాలకే పరిమితమైన కో%-%లివింగ్ రెంటల్ హౌసింగ్ విధానం ఇపుడు ద్వితీయ శ్రేణి (టైర్%-%2) నగరాల్లోనూ పెరుగుతోంది. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాల్లోనూ ఈ సంస్కృతి ఇపుడిపుడే ప్రాచుర్యం అందుకుంటోంది. అటు ప్రొఫెషనల్స్‌తో పాటు ఇటు పెట్టుబడులపై అధిక రాబడులనిచ్చే కొత్త మార్గాలను అన్వేస్తున్న ఇన్వెస్టర్లకు కూడా ఇది మంచి అవకాశమేనని చెప్పాలి. నాస్కామ్ తాజా నివేదిక ప్రకారం విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ వంటి నగరాలు కొత్త టెక్నాలజీ, ఎడ్యుకేషన్ హబ్‌లుగా ఎదుగుతున్నాయి. దీనితో ఆయా ప్రాంతాలకు యువ ప్రొఫెషనల్స్, విద్యార్థులు బాగా వస్తున్నారు. సౌకర్యవంతంగా ఉంటూనే, తక్కువ అద్దెకు లభించే వసతి సదుపాయాల కోసం వారు వెతుక్కుంటున్నారు. ఫలితంగా... అలాంటి సౌకర్యాలను అందిస్తున్న కో%-%లివింగ్ ప్రాజెక్టులకు ఆదరణ పెరుగుతోంది. సింగిల్ బెడ్రూమ్ అద్దెకన్నా సుమారు 35 శాతం చౌకగా, సరళతరమైన నిబంధనలతో లీజుకు తీసుకునేందుకు వీలుగా ఉండటంతో పాటు వై%-%ఫై, క్లీనింగ్, కమ్యూనిటీ కార్యక్రమాల్లాంటి హంగులెన్నో ఉంటుండటంతో జెన్ జెడ్ వీటివైపు మొగ్గు చూపుతోంది.

### నిర్వహణ బాదరబందీ లేకుండా...

ఇలాంటి ప్రాపర్టీలను కో%-%లివింగ్ తరహాలో అద్దెకు ఇవ్వాలనుకునే యజమానులకు నిర్వహణ బాధ్యతలను గానీ, కిరాయిదార్లతో డీల్ చేయటం వంటి బాధ్యతలు గానీ లేకుండా వాటన్నిటినీ తామే చూసుకునే నిర్వహణ ఏజెన్సీలు చాలా వస్తున్నాయి. నెస్ట్ అవే, స్టాంజా లివింగ్, కోలివ్, యువర్‌స్పేస్ లాంటి కంపెనీలు రకరకాల విధానాల్లో నిర్వహణ సేవలను అందిస్తున్నాయి. కిరాయిదారుకు అద్దెకివ్వడం నుంచి గదుల మెయింటెనెన్స్, ఫర్నీస్టింగ్, అద్దెల వసూళ్లు మొదలైన పనులన్నీ ఓనర్ల ప్రమేయం లేకుండా అవే చూసుకుంటాయి. ఫలితంగా నిర్వహణ బాదరబందీ లేకుండా యజమానులకు స్థిరంగా నెలకి ఇంత చొప్పున అద్దె లభిస్తుంది. సాధారణ ఫ్లాటు కాస్త అధిక రాబడి అందించే సాధనంగా మారుతుంది.

### లాభసాటి ఇన్వెస్ట్‌మెంట్ కూడా...

ఓనరు ఏమాత్రం కలుగజేసుకోవాల్సిన అవసరం లేకుండా ఈ వసతి సదుపాయాలను మేనేజ్ చేసే సంస్థలిపుడు చాలా వస్తున్నాయి. వాటి కారణంగా ఇలాంటి ప్రాపర్టీలు ఆదాయ వనరులుగా మారుతున్నాయి. ఉదాహరణకు వైజాగ్‌లో సాధారణ ట్రిపుల్ బెడ్రూమ్ ఫ్లాట్ అద్దె నెలకు రూ.18,000 ఉందనుకుంటే, ఆ ఇంటినే కో%-%లివింగ్ కింద (మూడు వేర్వేరు గదులుగా) మారిస్తే రూ. 24,000%-% రూ. 30,000 వరకు వస్తోంది. అంటే దాదాపు 35%-%40 శాతం మేర అధికంగా రాబడి వచ్చినట్లే. సంప్రదాయ రెంటల్ విధానమైతే పెట్టుబడిపై వార్షికంగా సుమారు 2 నుంచి 3 శాతం మేర నికరంగా రాబడి లభిస్తుంటే... ఈ కో%-%లివింగ్ విధానంలో 5 నుంచి 7 శాతం రాబడి వస్తోంది. అదే ఎడ్యుకేషన్, టెక్నాలజీ సెంటర్లకు దగ్గర్లో ఉన్నవైతే కొన్ని సందర్భాల్లో 8 శాతం వరకు రాబడి ఉంటోంది. అంటే బ్యాంకు వడ్డీతో సమానంగా వస్తున్నట్లే. పైపెచ్చు దీర్ఘకాలంలో విలువ పెరగటం లాంటి రియల్ ఎస్టేట్ ఆస్తులకు ఉండే పెరుగుదల ప్రయోజనాలు ఎలాగూ ఉంటాయి.

# ముదిగొండ సర్పంచ్ అభ్యర్థి ముంత విజయలక్ష్మి-మల్లేష్ ను గెలిపించండి

**మీ అమూల్యమైన ఓటును రింగు గుర్తుపై వేసి గెలిపించండి**

**సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బాలు నాయక్**





దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం ముదిగొండ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి ముంత విజయలక్ష్మి-మల్లేష్ ను గెలిపించాలని ఎమ్మెల్యే బాలు నాయక్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత తో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ,కాంగ్రెస్, సీపీఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిముంత విజయలక్ష్మి- మల్లేష్ ల రింగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉండాలని గత పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా పాలనలో ప్రజల సుభిక్షం కోసం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పేదవాడికి సన్న బియ్యం అర్హులైన వారికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు రైతుబంధు రైతు బీమా ప్రభుత్వపరమైన కార్యక్రమాలను ప్రజా శ్రేయస్సు కోసమే ప్రజా పాలన ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదల అత్యవసరమని, వాటిని ప్రాధాన్యతగా తీసుకుని పనులు చేపడతామని వారు హామీ ఇచ్చారు. ముదిగొండ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తినీ మీ ఆశీస్సులు మీ మద్దతు మంచి మార్పు తీసుకురావడమే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులు, ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటును రింగ్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీటీసీలు మల్లెపల్లి జీవన్ రెడ్డి, చెన్నయ్య చారి, మాజీ సర్పంచ్ సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకటయ్య,వీరయ్య,కొండయ్య, గిరి,రాజు గురువయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటుపోట్లున్నా ముందుకే!

**కీలకంకానున్న దేశ, విదేశీ గణాంకాలు**

**యూఎస్, భారత్ చర్చలపై దృష్టి**

**రూపాయి మారకం, బాండ్ల ఈల్డ్స్‌కు ప్రాధాన్యం**

**స్టాక్ మార్కెట్ల ట్రెండ్‌పై నిపుణులు**



గత వారం తొలుత అంచనాలకు విరుద్ధంగా దేశీ స్టాక్ మార్కెట్లు బలహీనపడినప్పటికీ చివర్లో కొంత కోలుకున్నాయి. వెరసి ఈ వారం సైతం మార్కెట్లు ఆటుపోట్ల మధ్య ముందుకుసాగే వీలున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. బుల్లిష్ ట్రెండ్ కొనసాగవచ్చని భావిస్తున్నారు. మరోపక్క దేశ, విదేశీ ఆర్థిక గణాంకాలు సెంటిమెంటుకు కీలకంగా నిలవనున్నట్లు చెబుతున్నారు. వివరాలు చూద్దాం.. టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణ ఇండెక్స్(డబ్ల్యూపీఐ) గణాంకాలు నేడు(సోమవారం) విడుదలకానున్నాయి. అక్టోబర్(2025)లో ప్రతిద్రవ్యోల్బణం(మైనస్ 1.21 శాతం) నమోదుకాగా.. నవంబర్ నెలకు సైతం ధరల క్షీణత కనిపించనున్నట్లు ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. దీంతో అక్టోబర్‌తో పోలిస్తే గత నెలలో కాస్తమెరుగ్గా మైనస్ 0.5 నుంచి -0.6 శాతంస్థాయిలో గణాంకాలు వెలువడవచ్చని చెబుతున్నారు. ఈ బాటలో నవంబర్ నెలకు వాణిజ్య సంబంధ గణాంకాలు విడుదలకానున్నట్లు తెలియజేశారు. ప్రధానంగా పసిడి ధరలు భారీగా పెరగడంతో అక్టోబర్‌లో వాణిజ్య లోటు(ఎగుమతి, దిగుమతుల మధ్య అంతరం) రికార్డ్ గరిష్టం 41.68 బిలియన్ డాలర్లను తాకింది. నవంబర్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగవచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అక్టోబర్‌లో దిగుమతుల బిల్లు 76 బిలియన్ డాలర్లను దాటగా.. ఎగుమతులు 34.38 బిలియన్ డాలర్లు మాత్రమే.

### కరెన్సీ మారకంపై కన్ను

గత వారం డాలరుతో మారకంలో రూపాయి ఇంట్రాడేలో చరిత్రాత్మక కనిష్టం 90.56కు పడిపోయింది. ఆరు ప్రపంచ ప్రధాన కరెన్సీలతో మారకంలో డాలరు ఇండెక్స్ 98.4కు బలహీనపడగా.. 10ఏళ్ల ట్రెజరీ బాండ్ల ఈల్డ్స్ తొలుత నీరసించినప్పటికీ 4.18 శాతానికి కోలుకున్నాయి. ఫెడ్, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోతలు కరెన్సీ, బాండ్లపై ప్రభావం చూపుతున్నట్లు ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. కాగా.. యూఎస్ విధించిన అదనపు టారిఫ్‌లకుతోడు మెక్సికో సైతం భారత్ దిగుమతులపై సుంకాలను పెంచడం సెంటిమెంటును దెబ్బతీసినట్లు విశ్లేషకులు తెలియజేశారు. అయితే ఇటీవల యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్‌తో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చర్చలు, మెక్సికో వాణిజ్య అధికారులతో భారత అధికారుల భేటీ టారిఫ్‌ల సమస్యలకు చెక్ పెట్టే వీలున్నట్లు పరిశ్రమవర్గాలు అంచనా వేస్తున్నాయి.

### విదేశీ గణాంకాలు

యూఎస్, యూరోజోన్ ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ వారం విడుదలకానున్నాయి. గత నెలకు యూఎస్ వినియోగ ధరలు, రిటైల్ అమ్మకాలు, వ్యవసాయేతర ఉపాధి గణాంకాలు సైతం వెల్లడికానున్నాయి. వెరసి అమెరికా ఆర్థిక వ్యవస్థ అంతర్గత పటిష్టత, ద్రవ్యోల్బణ ఔట్‌లుక్ తదితర అంశాలు ఫెడ్ మానిటరీ పాలసీపై ప్రభావం చూపనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు తెలియజేశారు. ఈ బాటలో విడుదలకానున్న జపనీస్ ద్రవ్యోల్బణం, వాణిజ్య గణాంకాలు బ్యాంక్ ఆఫ్ జపాన్ పరపతి సమీక్షను ప్రభావితం చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో ఈ వారం సైతం మార్కెట్లలో హెచ్చుతగ్గులకు వీలున్నట్లు అభిప్రాయపడ్డారు.

### చిన్న షేర్లు భళా

అంచనాలకు అనుగుణంగా గడిచిన వారం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటులో 0.25 శాతం కోత పెట్టడంతో చివర్లో మార్కెట్లు రికవరీ అయ్యాయి. వెరసి ఎన్ఎస్ఈ నిఫ్టీ 26,000 పాయింట్లకు ఎగువన, బీఎస్ఈ సెన్సెక్స్ 85,200స్థాయికి పైన నిలిచాయి. డాలరుతో మారకంలో రూపాయి చరిత్రాత్మక కనిష్టానికి చేరడం, యూఎస్‌కు

తోడు కొత్తగా దేశీ ఎగుమతులపై మెక్సికో సుంకాల పెంపు ప్రకటించడం సెంటిమెంటును దెబ్బతీసినట్లు నిపుణులు పేర్కొన్నారు. దీంతో గత వారం నికరంగా సెన్సెక్స్ 445 పాయింట్లు(0.51 శాతం) క్షీణించి 85,268 వద్ద స్థిరపడగా.. నిఫ్టీ 140 పాయింట్ల(0.53 శాతం) వెనకడుగుతో 26,047 వద్ద ముగిసింది. అయితే బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1.14 శాతం, స్మాల్ క్యాప్ 0.65 శాతం చొప్పున పుంజుకోవడం గమనార్హం!